
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
బుధవారం 30 అక్టోబరు 2024



అల్లుకున్న బంధం






ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగ్లూరు ఔటర్ జంక్షన్ వద్ద పార్కుల అభివృద్ధిలో భాగంగా గతేడాది తీగలతో నాలుగు బుద్ధ ప్రతిమలు ఏర్పాటు చేశారు. హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్టు విభాగం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆ ప్రతిమల చుట్టూ రంగులతో కూడిన తీగజాతి మొక్కలు నాటారు. ఏడాది కాలంగా వాటిని సంరక్షించడంతో ఆ మొక్కలు నేడు ఏపుగా పెరిగి తథాగతుడిని కమ్మేసింది. గుబురుగా అలుముకున్న తీగల మధ్యలో చిక్కుకున్న తీరున బుద్ధ ప్రతిమ అందం మరింత పెరిగి చూపరులను ఆకట్టుకుంటుంది.

-ఆదిభట్ల, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి)

వావ్.. బైక్ గొడుగు

ఎండ, వానలు, రాత్రి వేళ పురుగుల బెడద నుంచి తప్పించుకునేలా బైకులకు వినూత్న గొడుగులు వచ్చాయి. బైక్ ట్యాంక్‌పై బిగించుకునేలా వాటిని తయారు చేశారు. బైక్ రైడర్ రోడ్డును స్పష్టంగా చూసేలా ముందువైపు గ్లాసును ఏర్పాటు చేసి పై భాగంలో ఫైబర్ కప్పును ఉంచారు. ఆరు వేల రూపాయలను ఆన్‌లైన్‌లో చెల్లిస్తే ఇంటికే పంపించారని బైక్ రైడర్ కాళీదాసు తెలిపారు.

-షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి)





వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

షాద్‌నగర్‌లో బైక్‌ను ఢీకొన్న లారీ ఘటనలో ఒకరు
బైక్ అదుపు తప్పడంతో ఇద్దరు.. 8



వృద్ధురాలిపై అఘాయిత్యం

ఆలస్యంగా వెలుగులోకి..
నిందితుడిపై కేసు
తలకొండపల్లి మండల కేంద్రంలో ఘటన 8

యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్ఆర్ 7



చేవెళ్ల మార్కెట్‌లో కొనుగోలుదారుల సందడి



రంగు రంగుల దీపాలు, భిన్నమైన మట్టి ప్రమిదలు, ఎటూ చూసినా పూల రాశులు, టపాసుల దుకాణాలు వీటికితోడు కిక్కిరిసిన కొనుగోలుదారులతో మంగళవారం మార్కెట్లన్నీ సందడిగా దర్శనమిచ్చాయి. దివ్వెల పండగను ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలు సర్వం సిద్ధం చేసుకున్నారు. గతేడాది టపాసులు, వంట, పూజా సామగ్రి అమ్మకాలు నత్తనడకన సాగాయని, ఈ ఏడాది ఆశాజనకంగా ఉండాలని దుకాణాదారులు ఆశిస్తున్నారు. నట్టింట్లో సిరులు కురిపించాలని లక్ష్మీదేవిని పూజించేందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసుకుంటున్నారు.

దీపావళి సందడి

రేపటి పండగకు సర్వం సిద్ధం

- లక్ష్మీపూజ, దీపారాధనకు ఏర్పాట్లు పూర్తి
- పేలిన ధర బాంబు, ఆకాశాన్నంటిన టపాసుల రేట్లు
- ఉమ్మడి జిల్లాలో 247 టపాసు దుకాణాల ఏర్పాటు
- భగ్గుమంటున్న పూలు, పూజా సామగ్రి ధరలు
- మట్టి ప్రమిదలకు భారీ డిమాండ్
- కొనుగోలుదారులతో సందడిగా మార్కెట్లు

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29 : దీపావళి పండగను పురస్కరించుకుని ఉమ్మడి జిల్లాలో వందల సంఖ్యలో టపాసుల దుకాణాలను ఏర్పాటు చేశారు. మొత్తం 247 దుకానాలకు అనుమతులు లభించాయి. అందులో షాద్‌నగర్ నియోజకవర్గంలో 45, అమనగల్లులో 15, చేవెళ్లలో 69, ఇబ్రహీంపట్నంలో 20, కొడంగల్‌లో 26, వికారాబాద్‌లో 34, తాండూరులో 13 ఉన్నాయి. టాపాసుల దుకాణాల్లో ఫైర్ నిబంధనలు

మిగతా 8వ పేజీలో...

మట్టి ప్రమిదలకు భలే గిరాకీ..

సైజును బట్టి డజన్ మట్టి ప్రమిదలకు రూ.60 నుంచి రూ.150 వరకు విక్రయిస్తున్నారు. అలాగే ధనలక్ష్మి పూజకు సంబంధించిన దొంతులకు సైతం డిమాండ్ పెరిగింది. వెరైటీని బట్టి రూ.75 నుంచి రూ.200 వరకు విక్రయిస్తున్నారు. దీంతో ఆయా దుకాణాలు మహిళలతో సందడిగా మారాయి. పండగ స్పెషల్ పేనీలు.. పాలల్లో వేసుకుని ఆరగించే వాటిని పండగ స్పెషల్‌గా ప్రతీ స్వీట్ షాప్‌లో విక్రయిస్తున్నారు. పండగకు ముందే వీటిని ప్రత్యేకంగా తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. కిలోకు రూ.400 నుంచి రూ.600లకు విక్రయిస్తున్నారు.

సమగ్ర సర్వేకు పకడ్బందీ ఏర్పాట్లు

- అత్యుత్తమ ఎన్యుమరేటర్లను ఎంపిక చేయాలి
- ఉద్యోగులు నీతి, నిజాయతీతో పనిచేయాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించే సూపరింటెండెంట్లు, ఎన్యూమినేటర్లకు కలెక్టరేట్‌లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్డీవోలు, తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్లు, మండల అభివృద్ధి అధికారులు, జిల్లా ప్రణాళిక అధికారులతో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహణ ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు నీతి నిజాయతీతో పనిచేయాలని సూచించారు.

10 శాతం అదనంగా ఎన్యుమరేటర్లు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్‌లో నిర్వహిస్తుందన్నారు. మండలం వారీగా ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఎన్యుమనేటర్లను శ్రద్ధతో ఎంపిక చేయాలన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే అదనంగా 10 శాతం ఎన్యుమరేటర్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతీ తహసీల్దార్, ఎంపీడీవో దగ్గర పంచాయతీలు, మున్సిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 56 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించే స్టిక్కర్‌తో అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు పీపీటీ ద్వారా సర్వే ఏవిధంగా చేయాలనే విషయంపై అవగాహన కల్పించారు సమావేశంలో డీఆర్వో సంగీత, జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

కందుకూరు ఆర్డీవోగా జగదీశ్వర్‌రెడ్డి



కందుకూరు, అక్టోబరు29(ఆంధ్రజ్యోతి): కందుకూరు ఆర్డీవోగా ఎస్.జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సూరజ్ కుమార్ ఆగస్టు 31న ఉద్యోగ విరమణ చేశారు. రెండు నెలలుగా ఈ స్థానం ఖాళీగా ఉండడంతో కొంతకాలం ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డికి అదనపు బాధ్యతలు ఇచ్చారు. కాగా, ప్రభుత్వం సోమవారం నర్సాపూర్ రెవెన్యూ డివిజన్‌లో పనిచేస్తున్న జగదీశ్వర్‌రెడ్డిని ఇక్కడికి బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు కందుకూరు తహసీల్దార్ కె.గోపాల్‌తో పాటు దాసర్లపల్లి మాజీ సర్పంచ్ టి.దేవేందర్ ఘనస్వాగతం పలికి సన్మానించారు.

షాద్‌నగర్ ఆర్డీవోగా సరిత

షాద్‌నగర్: షాద్‌నగర్ నూతన ఆర్డీవోగా సరిత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అక్కడ ఆర్డీవోగా పనిచేసిన వెంకటమాధవరావు మహబూబాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా పదోతన్నతిపై బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎన్నికల విభాగంలో పని చేస్తున్న సరితను ఆర్డీవోగా ప్రభుత్వం నియమించింది. నూతన ఆర్డీవోకు ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ పార్థసారధి స్వాగతం పలికారు.

నేడు జిల్లాలో..

చేవెళ్లలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చేవెళ్ల, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు చేవెళ్ల ఎమ్మెల్యే కార్యాలయంలో పంపిణీ చేస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గంలో ఐదు మండలాల్లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే యాదయ్య చేతులు మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుదన్నారు. లబ్ధిదారులందరూ సకాలంలో హాజరై చెక్కులను తీసుకోవాలని సూచించారు.

నియామకం

చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



ఆమనగల్లు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా ఆమనగల్లు పట్టణానికి చెందిన చేనేత సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ నియమితులయ్యారు. మంగళవారం ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పద్మశాలీల, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం చేసిన కృషికి గుర్తింపుగా రెండోసారి ఆయనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఆయనను అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, సహకరించిన జిల్లా, మండల నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

ఓటరు ముసాయిదా విడుదల

జిల్లాలో ఓటర్లు 36,52,446



- నవంబరు 28 వరకు అభ్యంతరాల స్వీకరణ
- మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం
- 2025, జనవరి 6న తుది జాబితా విడుదల

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా 2025 ప్రత్యేక ఓటరు నవరణ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. అందులో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాను అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంగళవారం ప్రచురించారు. నూతన ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఈ ఏడాది ఆగస్టు 20 నుంచి అక్టోబరు 18వ వరకు బీఎల్వోలు ఇంటింటా సర్వే నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొత్త ఓటర్ల నమోదుతో పాటు జాబితాలో మార్పులు, చేర్పులు చేపట్టేందుకు వీలుగా మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించగా, 2025, జనవరి 6న తుది ఓటర్ల

మిగతా 8వ పేజీలో...

నియోజకవర్గాలు	08
పోలింగ్ స్టేషన్లు	3,501
పురుష ఓటర్లు	18,79,130
మహిళలు	17,72,885
ఇతరులు	431




బ్లాస్టింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ రంగస్వామి

చౌడమ్మగుట్టపై ఇష్టారీతిన బ్లాస్టింగ్‌లు

షాద్‌నగర్‌రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణ శివారులోని చౌడమ్మ గుట్టపై విచ్చలవిడిగా బ్లాస్టింగులు జరుపుతుండటంతో పరిసర కాలనీల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రియల్ వ్యాపారులు గుట్టను కూడా కొనుగోలు చేసి దానిపై బ్లాస్టింగ్ చేస్తూ పెద్దపెద్ద బండరాళ్లను పగుల గొడుతున్నారు. అంతేగాకుండా గుట్టపై దశాబ్దాల కాలం నుంచి అక్కడ చౌడమ్మ దేవత ఆలయం ఉంది. అమ్మవారిని గుట్టతాండా గిరిజనులు పవిత్రంగా కొలుస్తారు. బ్లాస్టింగ్‌ల వల్ల పరిసరాల్లోని సాయి బాలాజీ, ఈశ్వర్ కాలనీ, ప్రశాంత్ కాలనీల్లోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే బ్లాస్టింగ్ విషయాన్ని ప్రజలు ఏసీపీ రంగస్వామి దృష్టికి తీసుకుపోవడంతో మంగళవారం ఆయన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తమ ఇళ్ల గోడలు పగుళ్ల వస్తున్నాయని, నిద్ర లేని రాత్రులు గడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన ఆయన తగు చర్యలు తీసుకుంటామన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ సంతకం ఫోర్జరీ

- బ్యాంకు రుణం కోసం నకిలీ సర్టిఫికెట్ల సమర్పణ
- రూ.50 కోట్ల లోన్‌కు తండ్రీకొడుకుల యత్నం
- బ్యాంకు అధికారుల ఆరాతో దొరికిన వైనం
- ఇబ్రహీపట్నం పీఎస్‌లో ఇద్దరిపై కేసులు



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): అడ్డదారిలో రూ.50కోట్ల రుణం పొందేందుకు తండ్రీకొడుకులు కలిసి డిప్యూటీ తహసీల్దార్ సంతకం ఫోర్జరీ చేశారు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి బ్యాంక్‌కు సమర్పించారు. బ్యాంక్ అధికారుల ఆరాతో మోసం వెలుగులోకి వచ్చింది. దీంతో తండ్రీకుమారులపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

హైదరాబాద్ నగరంలోని ఆసిఫ్‌నగర్‌లో నివాసముంటున్న రావి శ్రీనివాస్‌రావు, ఆయన కుమారుడు చక్రధర్ పేరున ఇబ్రహీంపట్నం మండలం కప్పాడు రెవెన్యూ పరిధిలో 73 ఎకరాల భూములున్నాయి. సర్వే నంబర్ 131 నుంచి 166వరకు శ్రీనివాస్‌రావు పేరున 63 ఎకరాలు, చక్రధర్ పేరున 10 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. కాగా, వసుంధర ఇంటిగ్రేటెడ్ శాటిలైట్ టౌన్‌షిప్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఈ భూములను తనఖా పెట్టి ముంబై సిండికేట్ ఫైనాన్స్ నుంచి రూ.50 కోట్ల రుణం పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ భూములకు సంబంధించి సాల్వెన్ సీ సర్టిఫికెట్‌ను కూడా బ్యాంకుకు సమర్పించారు. నిర్ధారణ కోసం బ్యాంకు అధికారులు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయానికి లెటర్ పంపారు. అయితే, ఈ సర్టిఫికెట్‌ను తమ కార్యాలయం నుంచి ఇవ్వలేదని, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ సంతకం ఫోర్జరీ చేశారని ముద్రలు(స్టాంపులు) కూడా నకిలీవని తహసీల్దార్ కార్యాలయం నుంచి బ్యాంకు అధికారులకు లేఖ పంపారు. ఇదే విషయమై ఇబ్రహీంపట్నం పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈనెల 26న శ్రీనివాస్‌రావు, చక్రధర్‌లపై బీఎన్ఎస్ 318 (4), 336(3), 340(2), 335 సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలంటూ మంగళవారం విద్యార్థులు ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీగా వెళ్లి, కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని ఇచ్చారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, అదే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నదని శ్రీకాంత్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుమన్, శివ, అఖిల్, యశ్వంత్, తరుణ్ పాల్గొన్నారు.

న్యాయవాదుల పాత్ర మరువలేనిది

మొయినాబాద్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో న్యాయవాదుల పాత్ర మరువలేనిదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హై కోర్టు మాజీ న్యాయమూర్తి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ చంద్రయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని భాస్కర లా కళాశాలలో విద్యార్థులకు మంగళవారం ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ న్యాయ పుస్తకాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులుగా మారిన న్యాయవాదుల పాత్రను తెలియజేశారు. కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్ జీబీ రెడ్డి, జేబీఈఎస్ కార్యదర్శి జేవీ కృష్ణారావు, ప్రొఫెసర్ సంజయ్ తదితరులు ఉన్నారు.

దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

శాంతి 70 - నారాయణగూడ 2.15,9.15

తారకరామ - కాచిగూడ 11.15,6.00
ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30,9.30
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 7.30am

AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి
10.00,1.00,7.30,10.50 తమిళ్: 4.45pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
10.05,1.25,7.40,10.30 తమిళ్: 4.20pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,4.50,9.50,8.00 తమిళ్: 8.45,11.50,7.55,11.00
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.45,11.55,2.20,6.00 7.00,9.30,10.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.20,12.45,1.15,4.10,7.35,11.00
సినిమాస్ - బాలానగర్ 10.15,1.15,4.10,7.35,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట

ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,2.50,6.25,10.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,11.50,2.30,6.00 7.00,9.40,10.40 తమిళ్: 11.15,6.25,10.00
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.30,7.40,10.45 తమిళ్: 4.30pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.10,4.30,7.40,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25,1.30,4.35,7.40,10.45
9.50,1.10,4.30,7.55,11.15 తమిళ్: 9.30,12.00,4.15,7.35,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.30,4.35,7.40,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.15,7.45,11.15 తమిళ్: 7.35,11.00

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
శ్రీరమణ - అంబర్‌పేట్ 6.15,9.15
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.00,9.15
శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,6.00
BR హైటెక్ - మాదాపూర్ 8.00am
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.00,9.00
సాయిరాం - మల్కాజిగిరి 8.00am
శ్రీరాములు - మూసాపేట్ 7.45am
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 8.00am
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

కె.జి.ఎఫ్, సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ అందించిన కథతో రాబోతున్న గొప్ప చిత్రం "బఘీర"
దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

శాంతి 70 - నారాయణగూడ 11.00,6.00

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
తారకరామ - కాచిగూడ 2.15,9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 2.30,9.30

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.50,7.55,10.50 కన్నడ: 1.25PM
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.20,4.40,7.05,10.10

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.15,12.35,7.15,10.40
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.15,1.20,4.45,7.45,11.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,12.35,7.15,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 11.55,3.20,6.45,10.10
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.30,7.35,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,4.35,7.25,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 10.35,7.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్

9.10,12.35,4.00,7.25,10.40
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.35,3.00,6.25,9.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.40,12.35,6.35,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.15,1.05,7.40,11.05
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 9.30,1.05,7.50,11.15
మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,1.45,5.10,7.40,11.10
సుధా - శాలిబండ 10.10,4.40,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,12.30,7.55,10.15
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్ 1.20,7.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.30,7.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్ 2.15pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.45,4.15,10.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.35,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.25,4.40 కన్నడ: 1.00,7.00

తారకరామ 70 - కాచిగూడ 2.15,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
తాళ్లూరి - ఇసిఐఎల్ 11.15,6.15,9.15
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.15,6.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15

GLOBAL CINEMAS RELEASE


దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15


SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,11.35,2.25,5.10,8.00,10.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.35,4.10, 4.40,7.20,7.40,10.25,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.20,10.00,1.15,4.00, 4.30,7.45,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.00,12.15,1.15,3.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 9.20,10.00,1.15,4.30,7.45,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 9.40,12.55,4.10,7.25,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.10,10.00,1.15,4.30, 7.15,7.45,10.40,11.00
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 9.00,10.00,1.15,4.30,7.45,11.00
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20,1.25,4.35,7.25,10.35
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
సినిమాస్ - బాలానగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
సినిమాస్ - చందానగర్



MUKTA A2 CINEMAS RAMAKRISHNA GLITTERATI ABIDS
TARAKARAMA 70MM - KACHIGUDA
AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR • INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAHILLS | GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
ASIAN CINEMAS: MCUBE |CINESQUARE | RADHIKA MJR SQUARE| CINEPLANET | SHIVA GANGA | SHA | JP CINEMAS | GPR
DILSUKHNAGAR | CHANDANAGAR | BALANAGAR | MIYAPUR | MALKAJGIRI
TIVOLI | AAA CINEMAS - AMEERPET
MOVIE MAX AMR MALL MOULALI | MOVIE TIME GACHIBOWLI AMEERPET - SKYMALL

దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి
విమల్ 70 - బాలానగర్
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్

GEETHA FILM DISTRIBUTORS



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.15,6.15
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,6.15

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.55am
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm
PVR సివిఆర్ - ఎర్రమంజిల్ 10.55am
సినిమాస్ - బాలానగర్ 11.10am
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40am
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.15pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.45pm
శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.40am

NTR CINEMAS

విజయవంతమైన 3వ వారం





విజయవంతమైన 5వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.15,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00
SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,2.30,7.55,10.40
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,3.55,7.10,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,7.35,11.00 4DX: 1.50pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.10pm
ఎం.పి మాల్ - కాచిగూడ 11.20,6.40 హిందీ: 3.00,10.20
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,3.00,6.40,10.20
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.20,6.40,10.20 హిందీ: 3.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.20,3.00,6.40,10.20
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,7.20
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 2.00pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.00pm హిందీ: 11.05pm
ఏషియన్ రాధిక - కాప్రా 1.20pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.20pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 6.40pm
సినిమాస్ - బాలానగర్ 7.00pm
సినిమాస్ - చందానగర్ 6.40pm
సినీటౌన్ - మియాపూర్ 4.40pm
రాఘవేంద్ర - మల్కాజిగిరి 3.50pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30pm
స్కైమాల్ - సనత్‌నగర్ 12.00pm
టివోలి - సికింద్రాబాద్ 1.10,7.30



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
ఇంద్ర నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15
తాళ్లూరి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
అంబిలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,9.15

GLOBAL CINEMAS RELEASE



శాంతి 70 - నారాయణగూడ 6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,6.30
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.20
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 2.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.30,6.15
ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 2.30,9.45
ముకుంద్ 70 - మేడ్చల్ 2.15,9.15

GLOBAL CINEMAS RELEASE

యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వం లక్ష్యం


స్కిల్ యూనివర్సిటీ భవనం డిజైన్‌ను విడుదల చేస్తున్న కేఎల్లార్

కందుకూరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వం మీర్కాన్‌పేటలో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీ మ్యాప్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యువతకు మెండుగా ఉద్యోగావకాశాలు కల్పించేలా పథకాలను అమలు చేస్తోందన్నారు. మీర్కాన్‌పేటలో స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తామన్నారు. నవంబరు 6న పనుల ప్రారంభోత్సవానికి సీఎం రేవంతర్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు.


స్కిల్ యూనివర్సిటీ భవన నమూనా

ప్రభుత్వ స్థలంలో.. బోర్డు మాయం!

● పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు ● ప్రభుత్వ స్థలంలో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదన

మేడ్చల్ టౌన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మేడ్చల్‌లోని సర్వేనంబర్ 145లోని ప్రభుత్వస్థలాన్ని కాపాడేందుకు ఒక వైపు అధికారులు ప్రయత్నాలు చేస్తోంటే మరోవైపు రియల్టర్లు కబ్జాలకు యత్నిస్తున్నారు. దాదాపు రూ.30 కోట్ల విలువ చేసే ఈ స్థలంపై కన్నేసిన రియల్టర్లు ఇప్పటికే కొద్దిభాగాన్ని కబ్జాచేశారని అధికారులు గుర్తించారు. మేడ్చల్-కిష్టాపూర్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ భూమిలో ప్లాట్లకు హద్దురాళ్లు పాతినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ప్రభుత్వ స్థలం అని పాతిన బోర్డులను గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. 2ఎకరాల 29గుంటల ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ స్థలానికి ఆనుకొనున్న కాలనీకి అప్రోచ్ వేసుకున్న కాలనీవాసులు శాశ్వత రోడ్డుకు ప్రయత్నిస్తున్నారు. కబ్జాదారుల ప్రయత్నాలను అధికారులు రోడ్డును తొలగించడంతో భూ వివాదం తారాస్థాయికి చేరింది. ఈ విషయంలో సీరియస్‌గా ఉన్న తహసీల్దార్ శైలజ సెలవుపై వెళ్లడంతో రియల్టర్లు ఆనందించారు. తహసీల్దార్ తిరిగి విధుల్లో చేరి ఆ స్థలానికి కంచె ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించడంతో రియల్టర్లలో మళ్లీ హల్‌చల్ మొదలైంది. రెండు వెంచర్లకు దారులు ప్రభుత్వస్థలం నుంచే ఉండటంతో వెంచర్లలో ఇళ్లు కట్టుకున్న వారు, వారికి ప్లాట్లు విక్రయించిన రియల్టర్లు రాజకీయ అండతో అధికారులను అడ్డుకుంటున్నట్లు తెలుస్తోంది.

రిజిస్ట్రేషన్ల నిలిపివేతకు లేఖ

సర్వే నంబర్ 145లో తమ అనుమతి లేకుండా రిజిస్ట్రేషన్లు చేయొద్దని తహసీల్దార్ శైలజ మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. ప్రభుత్వ స్థలంలోని హెచ్చరిక బోర్డులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు ఆమె చేశారు.

సబ్‌స్టేషన్‌కు కేటాయించే ప్రతిపాదన

సర్వే నంబర్ 145లోని 2ఎకరాల 29 గుం టల భూమిని ట్రాన్స్‌కోకు అప్పగించేందుకు అధికారులు ప్రతిపాదించారు. రెవెన్యూ అధికారులు జిల్లా అధికారులకు నివేదిక పంపారు. మేడ్చల్‌లో మరో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని ట్రాన్స్‌కో ప్రభుత్వాన్ని కోరడంతో ఈ భూమి కేటాయించాలని నిర్ణయించారు. గతంలో సర్వే నంబర్ 145లోని 14గుంటలను ఫైర్ స్టేషన్‌కు కేటాయించినా ఆ శాఖ స్వాధీనం చేసుకోలేదు. దీంతో మొత్తం స్థలాన్ని సబ్‌స్టేషన్‌కు అప్పగించనున్నటు తెలుస్తోంది.


ప్రభుత్వ స్థలంలో ఇటీవల అధికారులు తొలగించిన రోడ్డు

గజం జాగ కూడా వదలం



ప్రజలు మోసపోకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశాం. సర్వే నంబర్ 145తో పాటు మరి కొన్నింటికి సంబంధించిన ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేయరాదని, ఒక వేళ చేస్తే దానికి తమ అనుమతి పొందాలని మేడ్చల్ ఎస్ఆర్ఓకు లెటర్ రాశాం. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు. హెచ్చరిక బోర్డులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాం. - శైలజ, తహసీల్దార్


కంట్రోలింగ్ పాయింట్ల మ్యాపింగ్ చేస్తున్న అధికారులు

ప్రారంభమైన డ్రోన్ సర్వే

తాండూరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి):అమృత్ 2.0లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పట్టణాల్లో తాండూరు మున్సిపాలిటీ ఒకటి. ఈ నేపథ్యంలో మంగళవారం డ్రోన్ సర్వే ప్రక్రియను తాండూరులో ప్రారంభించారు. సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు వరప్రసాద్, గోపాల్‌లు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది కలిసి మల్‌రెడ్డిపల్లి, గొల్లచెరువు, హైదరాబాద్ రోడ్డు ప్రాంత హసన్‌నగర్, పాత తాండూరులో కంట్రోల్ పాయింట్ల ప్రక్రియను చేపట్టారు. శాటిలైట్ ద్వారా ప్రతీ రెండు కిలోమీటర్లకు ఒక పాయింట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ నలుమూలల కంట్రోల్ పాయింట్లను డ్రోన్ కెమెరాతో జియోగ్రాఫికల్ సర్వే చేపట్టనునన్నట్టు అధికారులు తెలిపారు. డ్రోన్ పైలెట్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులు సర్వే చేస్తున్నారు. 2050 మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేస్తున్న ఈ సర్వే పది రోజుల పాటు కొనసాగనుంది.

వికారాబాద్ విద్యార్థినికి బంగారం పతకం

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వారణాసి ఐఐటీలో బీటెక్ చదివిన వికారాబాద్ పట్టణానికి చెందిన పోకల గౌతమి బంగారు పతకం సాధించింది. బీటెక్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో వివిధ అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సోమవారం వారణాసి ఐఐటీలో నిర్వహించిన 13వ స్నాతకోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా బంగారు పతకం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకుంది.

రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు లేకుండా చూడాలి

పెద్దేముల్, అక్టోబరు 29: తట్టెపల్లి-జిన్‌గుర్తి రోడ్డు నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ ఆదేశించారు. పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆర్‌అండ్‌బీ, ఫారెస్ట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రెండు శాఖల అధికారులు సంయుక్తంగా మ్యాప్‌ద్వారా పరిశీలన చేసి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం తాండూరు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఈసమావేశంలో అధికారులు మాణిక్యరావు, తారాసింగ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికే కుల సర్వే


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి సర్వే) ఉద్దేశ్యం వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, తెగల, ఇతర పేద వర్గాల అభ్యున్నతి కోసమేనని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో సర్వేపై జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి శేఖర్‌తో కలిసి సూపర్‌వైజర్లకు శిక్షణ నిర్వహించారు. సీపీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో సర్వేలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై అదనపు కలెక్టర్ సూచనలు అందించారు. ఎన్యూమరేటర్లకు కేటాయించిన ఈబీలో ప్రతీ కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించాలన్నారు. హౌజింగ్‌లిస్ట్ అయిన ప్రతీ ఇంటికి స్టిక్కర్‌ని అంటించాలన్నారు. ఎన్యుమరేషన్‌ను గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్యుమరేటర్లు డేటాఎంట్రీ కేంద్రానికొచ్చి ఆపరేటర్‌తో ఎంట్రీని తప్పుల్లేకుండా పూర్తి చేయించాలన్నారు. సేకరించిన డేటాలో 10శాతం కుటుంబాలను రాండమ్‌గా ఎంచుకొని రీసర్వే చేయాలన్నారు. సర్వే సమర్థంగా నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫారాల పూరించే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో వివరించారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి


మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్

వికారాబాద్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కుల అంశాలపై సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఇంటింటి సర్వేపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్యూమరేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ సిద్ధం చేయాలన్నారు. ఎంపీడీవోలు,తహసీల్దార్లు ఎన్యూమరేటర్ల వివరాలను అందజేయాలని ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, పంచాయతీల విలీనంతో ఉత్పన్నమయ్యే సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేకు అత్యుత్తమ ఎమ్యూనేటర్లనే ఎంపిక చేయాలని ఆదేశించారు. తసహీల్దార్లు, ఎంపీడీవోల వద్ద నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, సర్వే ఫార్మాట్, ఇళ్లకు అతికించే స్టిక్కర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సర్వేలో తప్పులు దొర్లకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం సర్వేపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. అంతకు ముందు నూతన ఇన్‌చార్జి కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతిలు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. సమావేశంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, సీపీవో అశోక్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

సమగ్రంగా ఇంటింటి సర్వే

తాండూరు: కుల గణనకు అధికార యంత్రాగం, సిబ్బంది నియమకంపై నిమగ్నమయ్యారు. కులగణనలో 63 ప్రశ్నావళిని రూపొందించారు. కుటుంబ యజమాని, కుటుంబీకుల వివరాలు, ఆస్తులు, భూముల వివరాల ప్రశ్నలను పొందుపర్చారు. కుటుంబీకుల వ్యక్తిగత వివరాలు, సామాజికవర్గం, ఉప కులం, ఆధార్ నంబర్, దివ్యాంగుల వివరాలు, వృత్తి, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం, సంఘటిత, అసంఘిత రంగ కార్మికులు, కులవృత్తి, ఆదాయపన్ను, రిజర్వేషన్, విద్య ఉద్యోగ ప్రయోజనాలు, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలు, ప్రజా ప్రతినిధిగా పనిచేస్తే రాజకీయ నేపథ్యం తదితర వివరాలు సేకరిస్తారు.

పార్ట్-2లో... ఐదేళ్లుగా తీసుకున్న రుణాలు, పశు సంపద, స్థిర, చరాస్తులు, వాహనాల సంఖ్య, రేషన్ కార్డు, గృహవిస్తీర్ణం, తాగునీటి వనరులు, కరెంట్ కనెక్షన్, వ్యక్తిగత మరుగుదొడ్డి వంటి వివరాలను సేకరిస్తారు. కుటుంబ యజమాని పేరు, మొబైల్ నంబర్, సంతకం తప్పనిసరి చేశారు. నవంబరు 30కల్లా సర్వే పూర్తికి డెడ్‌లైన్ విధించారు.

తూకంలో మోసంపై వ్యాపారుల నిలదీత

మర్పల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): తూకంలో మోసం చేశారని వ్యాపారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన మర్పల్లిలో చోటు చేసుకుంది. గత వారం సంతలో ధాన్యం అమ్మిన తమను మోసం చేశారని కట్టెపాటుతండా రైతులు కొందరు మంగళవారం దళారులపై తిరగబడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. గత మంగళవారం అంగడికి వృద్ధ రైతు గరుమునాయక్ సోయా పంటను 25 బస్తాల్లో తెచ్చి విక్రయించాడు. ప్రతీ బస్తా 42కిలోలుందని, క్వింటాలుకు రూ.4వేల చొప్పున రూ.42,320 కాగితంపై రాసి డబ్బులిచ్చాడు. సాయంత్రం ఇంటికెళ్లిన రైతు కుటుంబీకులు చిట్టీ చూశారు. తూకంలో మోసం చేశాడని గుర్తించి వెంటనే సంతకు రాగా అప్పటికే వ్యాపారి వికారాబాద్ వెళ్లిపోయాడు. తిరిగి ఈ మంగళవారం ఉదయమొచ్చి కొనుగోలుదారుడిని ప్రశ్నించారు. అతడు పొంతన లేని సమాధానం చెప్పడంతో రైతులు ఆగ్రహంతో కాంటాను విసిరేశారు. తాము పోలీసులకు ఫిర్యాదు చేస్తామని అనడంతో దళారులు రైతులను సముదాయించి మరో రెండుక్వింటాళ్ల డబ్బులిచ్చారు. ప్రతీ మంగళవారం సంతలో దళారులు మోసం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మార్కెట్ సిబ్బంది కూడా వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.


ధాన్యం కొనుగోలుదారుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

జిల్లాలో కొత్తగా 8 పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

● వికారాబాద్ ఎస్పీ కె.నారాయణరెడ్డి

తాండూరు రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లాలో శాంతి భద్రతలను పటిష్ఠపర్చేందుకు కొత్తగా మరో ఎనిమిది పోలీసుస్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ మాట్లాడుతూ.. స్టేషన్‌కొచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ సర్వేలో రాష్ట్రంలో కరన్‌కోట్ పీఎస్‌కు 7వ ర్యాంక్ రావడంతో ఎస్సై విఠల్‌రెడ్డిని అభినందించారు. సరిహద్దుల నుంచి కర్ణాటక నేరస్థులు రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశముందని, నిఘా పెంచాలన్నారు. తాండూరులో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరిస్తామన్నారు. ఎస్పీకి ఎస్ఐ విఠల్‌రెడ్డి, సిబ్బంది గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఐలు పవన్‌కుమార్,రాజశేఖర్,కానిస్టేబుళ్లు ఉన్నారు.


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

పెద్దేముల్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయని ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు. నాగులపల్లిలో ఏర్పాటు చేసిన 35 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. తాను జిల్లాకు వచ్చాక మొదటిసారి నాగులపల్లిలో సీసీ కెమెరాలను ప్రారంభించడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, సీఐ, స్థానిక ఎస్ఐ.గిరి తదితరులు ఉన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన డీఎల్పీవో

తాండూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని తాండూరు డీఎల్పీవో శంకర్ నాయక్ దర్శించుకున్నారు. మంగళవారం శంకర్‌నాయక్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ ఉన్నారు.

గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తాం

తాండూరు రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొత్త గ్రంథాలయాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్‌రెడ్డి తెలిపారు. తాండూరు గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. కరన్‌కోట్‌లో ఎమ్మెల్యే సూచన మేరకు గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

దోమ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా అడిషనల్ పీడీ సరళ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీలో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు. అవినీతికి పాల్పడిన వారిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి భార్గవి, అంబుడ్స్‌మెన్ రాములు, తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేశ్‌బాబు, జయరాం పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు పక్కా భవనం ఏర్పాటు చేయాలి

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల పక్కా భవనం ఏర్పాటు చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీష్ అన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పక్కా భవనం నిర్మించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నాయకులు మహేష్, శివప్రసాద్, దయాకర్, సాయితేజ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనాథలను జాగ్రత్తగా చూసుకోవాలి

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): అనాథలను జాగ్రత్తగా చూసుకోవాలని వికారాబాద్ కోర్టు న్యాయాధికారి శీతల్ అన్నారు. మునిసిపల్ పరిధిలోని మహిత మినిస్ట్రీస్ అనాథ ఆశ్రమాన్ని సోమవారం సందర్శించి అనాథలతో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. న్యాయాధికారి వెంట న్యాయవాదులు వెంకటేష్, రాములు ఉన్నారు.

'క్యూబాపై అమెరికా ఆంక్షలు సరికాదు'

ఘట్‌కేసర్, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): క్యూబాపై అమెరికా సంవత్సరాలుగా నిర్బంధం, ఆంక్షలు సరికాదని సీఐటీయూ ఘట్‌కేసర్ కార్యదర్శి ఎస్.సబిత అన్నారు. క్యూబాపై అమెరికా ఆంక్షలను నిరసిస్తూ ఘట్‌కేసర్‌లో మంగళవారం ట్రాన్స్‌పోర్టు కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటిపై అపోహలొద్దు

తాండూరు/ తాండూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తాండూరు ప్రాంతంలోని ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిపై అపోహలను తొలగించాలని వికారాబాద్ జిల్లా ఇంట్రా అండ్ గ్రిడ్ ఈఈ చలమారెడ్డి అన్నారు. తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ వాటర్‌మెన్‌లకు శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో గ్రిడ్ డీఈ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ తేజ బాబు, గ్రిడ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ప్రతిభ, సాయిప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

ఘట్‌కేసర్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.8,300కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఘట్‌కేసర్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆరేళ్లుగా రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు చేసి ఫీజుకట్టి సర్టిఫికెట్లు తీసుకుకున్నారని, ఆర్థిక స్థోమతలేక కొందరు ఉన్నత చదువులకు స్వస్తి చెప్పారన్నారు. మంత్రుల, ఎమ్మెల్యేల జీతాలకు ఇబ్బందుల్లేనప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే నిధుల్లేవనడం అన్యాయమన్నారు.బకాయిలను విడుదల చేస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారని ఆరోపించారు. కార్యక్రమంలో శ్యామ్‌రావు, అనిల్, మనీశ్, భానుప్రకాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో ఆందోళన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చారిత్రక ఆలయంపై నిర్లక్ష్యం వద్దు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆదిభట్ల, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): శతాబ్దాల చరిత్ర కలిగిన మహమ్మాయి దేవి ఆలయం పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్న ఆలయ పాలకమండలిపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహమ్మాయి దేవి ఆలయ ప్రాంగణంలో మురుగునీరు చేరి హనుమాన్ విగ్రహం మునిగిపోయిన ఘటనపై ఈ నెల 28న ఆంధ్రజ్యోతిలో పచురితమైన 'మన్నించమ్మా.. మహమ్మాయి దేవి' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనికి బీజేపీ, హిందూ సంస్థలు స్పందించాయి. బీజేపీ జిల్లా క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీపతిగౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డిలు మంగళవారం ఆలయాన్ని సందర్శించి కోనేటి మురుగునీటిలో మునిగి హనుమాన్ విగ్రహాన్ని పరిశీలించారు. హిందూ దేవుళ్లంటే పాలకమండలికి విలువ లేదన్నారు. చారిత్రక ఆలయంపై ఇంత నిర్లక్ష్యమా అని ఎండోమెంట్ అధికారులను ప్రశ్నించారు. యుద్ధ ప్రాతిపదికన కోనేటిని, ఆలయ పరిసరాలు శుభ్రంచేయాలని వారు డిమాండ్ చేశారు


మురుగు నీటితో నిండిన కోనేటిని పరిశీలిస్తున్న నాయకులు

మేడ్చల్ పీఎస్‌ను తనిఖీ చేసిన డీసీపీ

మేడ్చల్ టౌన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): పోలీస్‌స్టేషన్‌ను మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో కేసులపై ఆరాతీశారు. రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పెట్రోలింగ్ వ్యవస్థ, వాహనాల మెయింటెనెన్స్‌పై తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తేవాలని కోరారు. శాంతి భద్రతలకు చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

వికారాబాద్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి ప్రతినిధి):మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానం అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ కోరారు. మంగళవారం వికారాబాద్ క్లబ్‌హాల్‌లో నిర్వహించిన సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిల్లాస్థాయి స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలుతో 20ఏళ్లుగా దశాబ్దాలుగా ఉద్యోగులు నష్టపోతున్నారన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వానికి భారంగా మారే సీపీఎస్‌కు స్వస్తి పలికి ఓపీఎస్‌ను పునరుద్ధరించాని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోనూ పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని, ఇక్కడ కూడా ఓపీఎస్‌ను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, రాష్ట్ర కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర సాహిత్య విభాగం సభ్యుడు మురహరి, ఎం.శివప్రసాద్, వివిధ మండలాల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా అయాబ్ ఎన్నికయ్యారు.

దీపావళి సందడి


అమ్ముతున్న ప్రమిదలు

(5వ పేజీ తరువాయి)

పాటించాలని పోలీసు ఉన్నతాధికారులు షాపు యజమానులకు సూచిస్తున్నారు. రద్దీ లేని ప్రదేశంలో, గ్రౌండ్లలో ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. టపాసుల రేట్లు ఆకాశానంటాయి. ఏది ముట్టుకున్నా పేలిపోయే రేట్లున్నాయి. గతేడాదితో పోలిస్తే 20శాతం రేట్లు పెరిగాయి. టపాసుల కొనాలంటే ఆలోచిస్తున్నారు సామాన్యులు.

కాగుతున్న నూనె ధరలు

దివాళి అంటేనే పిండి వంటలు, స్వీట్ల పండగ అంటారు. ప్రతీ ఇంటి నుంచి పిండి వంటల ఘుమఘుమ వాసనాలు వస్తుంటాయి. అయితే గతేడాది కంటే ఈ సారి వంటనూనెల ధరలు భారీగా పెరిగాయి. పల్లీ, సన్‌ఫ్లవర్, పామాయిల్ ధరలు సలసల కాగుతున్నాయి. పెరిగిన నూనె ధరల ప్రభావం సామన్యులు, మధ్య తరగతి వారిపై ఎక్కువగా పడింది. పిండి వంటల జోలికే పోవడం లేదు. సరుకుల ధరలు సైతం మండిపోతున్నాయి. బియ్యం ధరలు సామాన్యులకు అందనంత ఎత్తులోకి వెళ్లాయి.


వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన క్రాకర్స్ షాప్

పూల ధరలకు రెక్కలు

పండగ సందర్భంగా పూల ధరలకు రెక్కలు వచ్చాయి. పూలు సాగు చేసిన రైతులకు దీపావళి పండగ కాసులు కురిపిస్తుంది. అయితే డిమాండ్‌కు అనుగుణంగా మార్కెట్లోకి పూలు రాకపోవడంతో పూల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కిలో చామంతి రూ.200 ఉండగా, బంతి రూ.100, గులాబీ రూ.200, లిల్లీ రూ. 160 వరకు పలుకుతోంది. అలాగే ఒక్కో గుమ్మడి కాయ సైజును బట్టి రూ.150 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారు.

టపాసుల ధరలు భారీగా పెరిగాయి

ఈసారి రూ.2లక్షల విలువైన టపాసులు తీసుకువచ్చాం. ధరలు 20శాతం వరకు పెరిగాయి. పేద, మధ్య తరగతి వారికి భారమే. గతేడాది 2వేల టపాసులు కొన్న వారు ఈసారి వెయ్యి రూపాయలవే కొంటున్నారు.
- కుంచం నవీన్, టపాసుల వ్యాపారి, చేవెళ్ల

తల్లిదండ్రులపై మమకారం

● విగ్రహాలను ప్రతిష్ఠించిన కుమారులు

కొడంగల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): జన్మనిచ్చిన తల్లిదండ్రులపై మమకారంతో కొడుకులు వారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. కొడంగల్ మండలం రుద్రారానికి చెందిన గొల్ల బుగ్గమ్మ 2019లో, ఆమె భర్త లక్ష్మప్ప 2023లో చనిపోయారు. వీరికి ఐదుగురు కొడుకులు. వీరిలో రెండో కుమారుడు తిమ్మప్ప, చిన్న కుమారుడు మల్లప్ప తల్లిదండ్రులపై ప్రేమ, మమకారంతో వారి పొలంలో మంగళవారం విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేయించారు. అప్పట్లో తల్లిదండ్రుల అంత్యక్రియలు నిర్వహించిన శ్మశాన వాటిక నుంచి మట్టినితెచ్చి పొలంలో సమాధులు కట్టారు. ఇప్పుడు సమాధుల వద్దే విగ్రహాలు ప్రతిష్ఠించారు. బంధువులు, గ్రామస్తులను పిలిచి పెద్దఎత్తున పండుగ నిర్వహించారు.


ఏర్పాటు చేసిన లక్ష్మప్ప, బుగ్గమ్మల విగ్రహాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా మార్చుతాం

శంషాబాద్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): శంషాబాద్‌ను జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి అధ్యక్షతన ఇటీవల కొత్తగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శమున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. మున్సిపాలిటీకి 2.5 కోట్ల జనరల్ ఫండ్ కేటాయించామన్నారు. అదనంగా మరో రూ.2కోట్ల ప్రత్యేక గ్రాంట్ కింద కేటాయించామని చెప్పారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్లు మేకల వెంకటేశ్, కుమార్, అజయ్‌తో పాటు కౌన్సిలర్లు కమిషనర్ సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ : వీర్లపల్లి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను ఆర్థికంగా కోలుకోలేని విధంగా మార్చారని ఆరోపించారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించిన డివిజన్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7లక్షల కోట్ల అప్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, ఎన్.బాలమల్లేష్, పాలమాకుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శులను ఆదుకోండి

యాచారం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నిరంతరం గ్రామాల్లో ప్రజలకు సేవలందిస్తున్న పంచాయతీ కార్యదర్శులను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం ఎంపీడీవో నరేందర్‌రెడ్డికి పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ నాయకులు వినతిపత్రమందించారు. ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు చేయాలని కోరారు. నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నవారికి గ్రేడ్4 కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని, వారి సర్వీస్ కాలం పరిగణించి జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. క్రీడాకోటల్లో ఎంపికైన 90 మందిని తొలగించినందున వారిని విధుల్లోకి తీసుకోవాలని, విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

కడ్తాల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ధన్వంతరి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. భగత్ సింగ్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన వేడుకల్లో సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కానుగుల లక్ష్మయ్య, కార్యదర్శి కానుగుల మహేందర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వేడుకలో పాల్గొన్న నాయకులు

జోరుగా టపాసుల అమ్మకాలు

● పెద్దఎత్తున వెలసిన బాణసంచా షాపులు



శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు



చేవెళ్ల మండల కేంద్రంలో మట్టి ప్రతిమలు, దొంతులు అమ్మకానికి ఉంచిన వ్యాపారులు

శంషాబాద్/చేవెళ్ల, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): దీపావళిని పురస్కరించుకొని శంషాబాద్ మండలం అంబేద్కర్ చౌరస్తా, ఎయిర్ చౌరస్తా, రాళ్లగూడరోడ్డు, కోత్వాల్‌గూడ చౌరస్తా తదితర ప్రాంతాల్లో బాణసంచా దుకాణాలు పెద్దఎత్తున వెలిశాయి. కాగా, వీటిలో 12 దుకాణాలకు మాత్రమే ఫైర్, పోలీసు శాఖల నుంచి అనుమతులు ఉన్నాయి. దాదాపు 14 దుకాణాలకు ఎలాంటి అనుమతులు లేవు. అనుమతులకోసం దరఖాస్తు చేసినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ఈ దుకాణాల్లో అమ్మకాలు ఓ మోస్తరుగా కొనసాగుతున్నాయి. మామిడాకులు, తోరణాలు, పూల దుకాణాలు కూడా వెలిశాయి. దీపావళి సందడి చేవెళ్ల డివిజన్ పరిధిలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ తదితర మండలాల్లో రెండు రోజుల ముందుగానే కనిపిస్తోంది. అన్ని మండలాల్లో వ్యాపారులు మట్టి దీపాంతలు, రంగు రంగుల దొంతులు అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. ధరలు కూడా గతేడాది కంటే ఈ ఏడాది పెరిగాయి. దీపాంతలు ఒక్కటి రూ. 5 అమ్ముతున్నారు. దొంతులు జత రూ.200 నుంచి 300 వరకు అమ్ముతున్నారు. టపాసుల దుకాణాలు పెద్దఎత్తున వెలిశాయి. వ్యాపార దుకాణాలన్నీ శుభ్రం చేసి లక్ష్మీపూజలకు సిద్ధం చేస్తున్నారు.

క్యూబాపై అమెరికా నిర్బంధాన్ని ఆపాలి



ఇబ్రహీంపట్నం : నిరసన తెలుపుతున్న నాయకులు

ఇబ్రహీంపట్నం/ఆమనగల్లు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): క్యూబాపై అమెరికా ఆర్థిక, వాణిజ్య పరమైన నిర్బంధాన్ని ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ అమెరికా విధించిన నిర్బంధానికి క్యూబా 164.14 బిలియన్ డాలర్లు నష్టపోయిందని, వ్యవసాయ నిర్వహణకు సంబంధించి ఇంధనం, లూబ్రికేషన్లు, ఎరువులు, పురుగు మందులు, యంత్రాల కొరత ఏర్పడి వ్యవసాయం కుంటుపడిందన్నారు. విద్యుత్‌కు కొరత ఏర్పడిందని ఆకలితో అలమటిస్తున్న క్యూబా ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరముందన్నారు. సీఐటీయూ నాయకులు సుధాకర్, బ్రహ్మయ్య, నర్సింహ, ఎల్లేష్, బాలమణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆమనగల్లు పట్టణంలో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాజీవ్ చౌక్ వద్ద హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ, సీపీఎం నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. క్యూబాపై విధించిన నిర్బంధాన్ని ఎత్తివేయాలని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యెలమోని స్వప్న, ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు రమేష్, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి



మొయినాబాద్ రూరల్ : సభ్యత్వ ఇస్తున్న మధుసూదన్ రెడ్డి

మొయినాబాద్ రూరల్/కందుకూరు/కేశంపేట, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ప్రతీఒక్కరు పార్టీ సభ్యత్వం తీసుకొని దేశ భవిష్యత్తు కోసం భాగస్వాములు కావాలని పార్టీ మండలాధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి అన్నారు. మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామంలోని నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. మండల ఉపాధ్యక్షుడు యాదయ్య యాదవ్, నాయకులు మోర నర్సింహ్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మీపతి యాదవ్, శ్రీధర్, వన్నాడ శివకుమార్, రవీందర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, భీంచందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడానికి మోదీ కృషి చేస్తున్నారని, బీజేపీ సభ్యత్వం తీసుకోవడానికి యువత ముందుకు రావాలని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం జిల్లా నాయకుడు జిట్ట రాజేందర్‌రెడ్డితో కలిసి కందుకూరు మండలంలోని దెబ్బడగూడలో పార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. నాయకులు కె.సుధాకర్‌రెడ్డి, ఎస్.భూమిరెడ్డి, డి.శ్రీరాములు, ఎల్మటి అశోక్‌రెడ్డి, ఎస్.దయాకర్‌రెడ్డి, కె.వేణుగోపాల్‌రెడ్డి, బి.నర్సింహ, ఎం.జంగయ్య, బి.భిక్షపతి, బి.శ్రీనివాస్, కె.సందీప్‌రెడ్డి, డి.రామక్రిష్ణ, నీలం భిక్షపతి, కె.అరవింద్, డి.గణేష్, చెంచు అనీల్ తదితరులు పాల్గొన్నారు. కాగా, తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని బీజేపీ సభ్యత్వ నమోదు కేశంపేట మండల కన్వీనర్ కుమ్మరి మహేష్ అన్నారు. మండల పరిధిలోని పోమాల్‌పల్లిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను కట్టించాలని కోరారు.

ఓటరు ముసాయిదా విడుదల

(5వ పేజీ తరువాయి)

జాబితా ప్రకటించనున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 3,501 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 36,52,446 మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు.

అత్యధిక ఓటర్లు శేరిలింగంపల్లిలో..

జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అత్యధిక ఓటర్లు శేరిలింగంపల్లిలోనే ఉన్నారు. ఈ నియోజకవర్గంలలో మొత్తం 7,64,379 ఓటర్లు ఉన్నారు. వీరిలో 4,03,444 మంది పురుషులు, 3,60,792 మంది మహిళలు ఉన్నారు. అలాగే 143 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,41,143 మంది ఓటర్లు ఉన్నారు.

నవంబరు 28 వరకు అభ్యంతరాల స్వీకరణ

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాపై నవంబరు 28వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. 2025, జనవరి ఒకటో తేదీ నాటికి 18వ ఏళ్ల వయస్సు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసేందుకు నవంబరు 9, 10 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో సైతం ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అంతే కాకుండా ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ, మార్పులు, చేర్పులు, మృతుల పేర్ల తొలగింపు, పోలింగ్ కేంద్రాలు, నియోజకవర్గాల మార్పు చేసుకోవాలనుకునే వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నారు. డిసెంబరు 6వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు. కాగా, జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు.

ముసాయిదా జాబితా ప్రకారం జిల్లాలోని ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పోలింగ్ స్టేషన్లు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఇబ్రహీంపట్నం	359	1,72,214	1,69,896	35	3,42,145
ఎల్బీనగర్	577	3,14,531	2,91,094	132	6,05,757
మహేశ్వరం	542	2,87,800	2,74,463	66	5,62,329
రాజేంద్రనగర్	547	3,19,878	2,97,978	35	6,17,891
శేరిలింగంపల్లి	639	4,03,444	3,60,792	143	7,64,379
చేవెళ్ల	298	1,36,917	1,36,370	5	2,73,292
కల్వకుర్తి	271	1,24,070	1,21,438	2	2,45,510
షాద్‌నగర్	268	1,20,276	1,20,854	13	2,41,143
మొత్తం	3,501	18,79,130	17,72,885	431	36,52,446

రూ.265 కోట్ల ట్రైకార్ నిధులను విడుదల చేయాలి



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న గిరిజనులు

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.265 కోట్ల ట్రైకార్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ నారాయణరెడ్డి వినతి పత్రాన్ని అందించారు. రమావత్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.265 కోట్ల రూపాయలు 32,122 మంది లబ్ధిదారులకు గిరిజన కార్పొరేషన్ ట్రైకార్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల గిరిజనులు ప్రభుత్వం తరఫున వచ్చే బ్యాంకు రుణాలకు నాలుగేళ్ల దూరమయ్యారని తెలిపారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు యాదయ్య, చంద్రశేఖర్, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఎ.రాజునాయక్, కార్యదర్శి శివనాయక్, ఉపాధ్యక్షుడు శంకర్‌నాయక్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సమయం పెంచి.. భోజన వసతి కల్పించాలి : గ్రూప్-2 అభ్యర్థులు

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రంథాలయ సమయాన్ని పెంచి భోజన వసతి కల్పించాలని గ్రూప్-2కు సిద్ధమవుతున్న అభ్యర్థులు మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌ను కోరారు. రాత్రి పూట పది గంటల వరకే గ్రంథాలయం సమయం ఉన్నందున, సమయం సరిపోవడంలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. చదువకునే సమయంలో భోజన వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన చైర్మన్ గ్రంథాలయ సమయాన్ని రాత్రి సమయం 10 గంటల నుంచి 12 వరకు, అదనంగా 2 గంటలు గ్రంథాలయం తెరిచి ఉంటుందని తెలిపారు. 120 మంది విద్యార్థులకు 45 రోజుల వరకు భోజనం తన వ్యక్తిగత సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. కార్యదర్శి మనోజ్ కుమార్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్కేపల్లి భూ సమస్య పరిష్కారానికి కృషి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

మొయినాబాద్ రూరల్/మొయినాబాద్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఎన్కేపల్లి గ్రామంలో నెలకొన్న భూ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కాలె యాదయ్య గ్రామస్థులకు హామీ ఇచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎన్కేపల్లికి చెందిన దాదాపు 50 మంది కుటుంబాల రైతులు యాదయ్యను కలిసిన సమస్యను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మార్వో గౌతమ్ కుమార్‌కు రెవెన్యూ సిబ్బంది ఆ భూమి జోలికి వెళ్లవద్దని ఎమ్మెల్యే సూచించారు. సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, మహేందర్ ముదిరాజ్, మండడి చంద్రారెడ్డి, కేబుల్ రాజు, చాకలి శ్రీనివాస్, కుమ్మరి రాము, తదితరులున్నారు. కాగా, ఎమ్మెల్యే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఎన్కేపల్లి సమస్యను వివరించారు. పట్టాలు, పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రెడ్డిపల్లినుంచి కలేలిగూడ వరకు రోడ్డును పంచాయతీ రాజ్‌శాఖ నుంచి ఆర్‌అండ్‌బీకి మార్చడం జరిగిందని, దాని నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు.

పారదర్శకంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్‌రూం ఇళ్లను పారదర్శకంగా పంపిణీ చేస్తామని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. మంగళవారం పార్టీ సీనియర్ నేతలు బాబర్‌ఖాన్, రఘు, బాలరాజ్‌గౌడ్‌లు షాద్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇప్పుడు వారి గుట్టు ఎక్కడ బయట పడుతుందోనన్న భయంతో కాంగ్రెస్ నేతలపై అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు అధికారంలోకి ఉండి కూడా ఇళ్లను పంపిణీ చేయకపోవడానికి గల కారణాలను ఆ పార్టీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్లు ఇచ్చేలా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఇళ్ల కేటాయింపులో స్థానికులకే ప్రాధాన్యం ఉంటుందని, ఆ తర్వాతనే ఇతర ప్రాంతాల వారికి కేటాయింపులు జరుగుతాయన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధం లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, జమ్రుద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

● **శంషాబాద్ రూరల్** : భూగర్భగనుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శంషాబాద్ మండలంలోని తొండుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో భూగర్భ జలాలు, పట్టణీకరణ, పునరుద్ధరీకరణ పద్దతులు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నోడల్ అధికారి, ప్రధానోపాధ్యాయుడు మధుకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భూగర్భజలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మాధవరావు ఉన్నారు.

● **షాబాద్** : రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తపస్ మండల మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు డిప్యూటీ తహసీల్దార్ మధుకు వినతిపత్రమిచ్చారు. నవంబరు 23న చలో ఇందిరా పార్కు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష చేపట్టనున్నామని చెప్పారు.

● **ఆమనగల్లు** : ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయి డీఏలన్నీ ఒకేసారి చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కాశీరావు కోరారు. పట్టణంలో విలేకరుల సమావేశం లో కాశీరావు మాట్లాడుతూ పీఆర్సీ రిపోర్టును తెప్పించి పెరిగిన ధరలకనుగుణంగా కొత్త పీఆర్సీని అమలుచేయాలన్నారు.

● **షాద్‌నగర్** : నవంబరు 5న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ప్రకటించింది. మాజీ జడ్పీటీసీ పి.వెంకట్‌రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో సమ్మేళనంపై షాద్‌నగర్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీల ఉద్యమకారులున్నారు.

● **కడ్తాల్** : బాణసంచా విక్రయ దారులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని సీఐ శివప్రసాద్ అన్నారు. కడ్తాల పోలీసు స్టేషన్‌లో బాణసంచా విక్రయ దారులతో భద్రత ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఎస్సై వరప్రసాద్, వర్తక సంఘం గౌరవాధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

● **ఆమనగల్లు** : పట్టణంలోని వివేకా విద్యాభారతి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మండల విద్యాధికారి పాండు, ప్రిన్సిపాల్ మహమూద్‌లు అభినందించారు. ఎంఈవో, కరస్పాండెంట్ శ్రీనివాసులు, ఎస్‌జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సాబీర్, జోనల్ కార్యదర్శి భీముడులు హాజరై షీల్డ్‌లు, ప్రశంసా పత్రాలందజేసి అభినందించారు.

● **యాచారం** : డ్రైవింగ్ పత్రాలతో పాటు ఆర్‌సీలు లేకుండా వాహనాలు నడపరాదని సీఐ శంకర్‌కుమార్ వాహనదారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఆటోల డ్రైవర్లు మితిమీరిన వేగంతో నడపడంతో పాటు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు తప్పవన్నారు.

● **ఆదిభట్ల** : మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి రాందాస్‌పల్లిలో వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్ కంతి సంధ్య దయాకర్‌లతో కలిసి రూ.15లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. మున్సిపల్ డీఈ స్వరన్ కుమార్, స్థానిక నాయకులు, వార్డు అధికారులు ఉన్నారు.

● **ఇబ్రహీంపట్నం** : నవంబరు 3న ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధి కల్వకోల్ భూపాల్‌రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించతలపెట్టిన ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) కార్యకర్తల మహా సమ్మేళాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు తులసిగారి రవీందర్ కోరారు. ఇబ్రహీంపట్నంలో కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు.

● **యాచారం** : పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల ప్రగతి కుంటుపడుతోందని తమ్మలోనిగూడ మాజీ సర్పంచ్ రాంరెడ్డి చెప్పారు. గ్రామంలో రూ.10లక్షల నిధులతో వేసిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు.

క్రైం కార్నర్

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

షాద్‌నగర్‌లో బైక్‌ను ఢీకొన్న లారీ.. యువకుడు మృతి

షాద్‌నగర్ రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డులో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన చందన్ కుమార్(30), సూరజ్ కుమార్(19) నగరంలోని రామంతాపూర్‌లో నివాసముంటూ వెల్డింగ్ పనులు చేస్తుంటారు. ఇద్దరు కలిసి బైక్‌పై షాద్‌నగర్ వస్తుండగా దూసకల్ చౌరస్తాలో వెనుక నుంచి లారీ బైక్‌ను వేగంగా ఢీకొట్టింది. బైక్ నడుపుతున్న చందన్ కుమార్ లారీ కింద పడ్డాడు. లారీ చక్రాలు పైనుంచి పోవడంతో మెదడు, పేగులు బయటికి వచ్చాయి. దాంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సూరజ్‌కుమార్‌కు స్వల్ప గాయాలైనాయి. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడి వ్యక్తి..

బైక్ అదుపు తప్పి కిందపడి వ్యక్తి మృతిచెందిన ఘటన షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దూసకల్ శివారులో సోమవారం రాత్రి జరిగింది. ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ కథనం ప్రకారం.. ఎలికట్టకు చెందిన అంబటి మల్లేష్(42) కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వలో బంధువు చనిపోవడంతో సోమవారం ఉదయం బైక్‌పై అంత్యక్రియలకు వెళ్లాడు. అదేరోజు రాత్రి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా దూసకల్ శివారులో ఉన్న మలుపు వద్ద బైక్ అదుపుతప్పి పక్కకు పడిపోయింది. అతడి ముఖానికి ఇతర శరీర భాగాలకు తీవ్రంగా గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మంగళవారం ఉదయం బాటసారులు గమనించి అతడి ఫోన్ నుంచి ఇంటికి కాల్‌చేసి సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

బైక్‌తో డివైడర్‌ను ఢీకొని యువకుడు..

ఆదిభట్ల, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో విద్యార్థి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొంగ్లూరు సాగర్ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై బాలరాజు కథనం మేరకు.. బాలాపూర్ మండలం మల్లాపూర్‌నకు చెందిన మేఘవత్ పవన్ మంగల్‌పల్లి పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ అగ్రికల్చర్ కళాశాలలో బీఎస్సీ చేస్తున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి కళాశాలకు వెళ్లి సాయంత్రం తిరిగిరాల్సి ఉండగా స్నేహితుల ఇంటికి వెళ్లి మరసటి రోజు ఇంటికి వస్తానని తండ్రికి ఫోన్‌చేసి చెప్పాడు. మంగళవారం సాయంత్రం కళాశాల నుంచి వస్తుండగా బొంగ్లూరు సాగర్ రహదారిపై బైకు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. తలకు బలమైన గాయాలయ్యై మేఘవత్ పవన్(21) మృతిచెందాడు. తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిర్మాణంలో ఉన్న భవనంలో రూ.3లక్షల విద్యుత్ వైర్‌చోరీ

చేవెళ్ల, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో గుర్తుతెలియని దుండగులు గోడలకు ఫిట్టింగ్ చేసిన రూ.3లక్షల విలువైన విద్యుత్ వైర్‌ను చోరీ చేశారు. ఈ ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు, పోలీస్‌ల కథనం మేరకు.. చేవెళ్ల పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ షాపు యాజమాని ఆంజనేయులుగౌడ్ నూతనంగా నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం నిర్మించాడు. భవనంలో సీలింగ్ వర్క్‌తో పాటు భవనం మొత్తం విద్యుత్ వైరింగ్‌ను ఇటీవల పూర్తిచేయించాడు. సోమవారం అర్ధరాత్రి 2.30 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని ఇద్దరు దుండగులు విద్యుత్ వైర్‌ను పూర్తిగా లాగేసి, లిఫ్ట్‌వైర్‌ను కూడా దొంగిలించారు. సీసీ కెమెరా నుంచి ఆంజనేయులుగౌడ్‌కు మెసేజ్ రావడంతో భవనం వద్దకు వచ్చేలోగా దుండగులు వైరుతో పారిపోయారు. ఆంజనేయులు పోలీస్‌లకు సమాచారం అందించడంతో చుట్టుపక్కల వెతికినా దొంగల ఆచూకీ లభించలేదు. వైర్ విలువ రూ.3లక్షలు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం ఉదయం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలిపై అఘాయిత్యం

● ఆలస్యంగా వెలుగులోకి.. నిందితుడిపై కేసు

తలకొండపల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఒంటరిగా ఉన్న 60 ఏళ్ల వృద్ధురాలిపై ఓ వ్యక్తి లైంగికదాడికి పాల్పడ్డాడు. భయాందోళనకు గురైన వృద్ధురాలు నీరసంగా కనిపిస్తుండటంతో కుటుంబ సభ్యులు ప్రశ్నించగా విషయం వెలుగులోకి వచ్చింది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ కథనం మేరకు తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలికి ముగ్గురు సంతానం. కొన్నేళ్ల క్రితం భర్త చనిపోవడంతో ఒంటరిగా ఉంటోంది. ఇది గమనించి ఆమె ఇంటి పక్కన ఉండే రమేష్(40) అనే వ్యక్తి వారం రోజుల క్రితం వృద్ధురాలిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. అయితే, ఆమె నీరసంగా ఉంటుండటంతో ఆసుపత్రికి వెళ్లింది. ఈక్రమంలో ఆమె కోడలు ఏం జరిగిందని ప్రశ్నించగా రమేష్ అనే వ్యక్తి తనపై లైంగికదాడికి పాల్పడినట్లు చెప్పింది. మంగళవారం వృద్ధురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు రమేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.


గద్దర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



వెన్నెలను సత్కరిస్తున్న న్యాయవాదులు

ఆమనగల్లు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిరస్మరణీయులని, ఆయన ఆశయసాధనకు అందరూ కృషి చేయాలని గద్దర్ కుమార్తె వెన్నెల అన్నారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం వెన్నెల పర్యటించారు. స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఈ సందర్భంగా వెన్నెలను సత్కరించి అభినందించారు. కల్వకుర్తిలో గద్దర్ విగ్రహ ఏర్పాటుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పలువురు ప్రజాసంఘాల నాయకులు న్యాయవాదులు ఆమె దృష్టికి తెచ్చారు. న్యాయవాదులు లక్ష్మణ్‌శర్మ, యాదిలాల్, రామకృష్ణ, శేఖర్, సంతోష్, కృష్ణయ్య, నాయకులు సంజీవ, గోపాల్, భిక్షపతి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు రేషన్ డీలర్ల సన్మానం



నాగార్జునను సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

తలకొండపల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని తహసీల్దార్ నాగార్జున సూచించారు. తలకొండపల్లి తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నాగార్జునను మంగళవారం మండల రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఆర్డీవోను కలిసిన తహసీల్దార్

కందుకూరు ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన జగదీశ్వర్‌రెడ్డిని మంగళవారం తలకొండపల్లి తహసీల్దార్ నాగార్జున మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్డీవో కార్యాలయంలో జగదీశ్వర్ రెడ్డిని కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. మండలంలో రెవెన్యూ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఆర్డీవో కు ఆయన వివరించారు.

ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు

యాచారం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): బీఎన్‌రెడ్డి నగర్ నుంచి మాల్ వరకు సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారి విస్తరణపై ట్రాఫిక్ పోలీసులు వాహనాల డ్రైవర్ల అభిప్రాయం సేకరిస్తున్నారు. రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందని సోమవారం సాయంత్రం, మంగళవారం సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై స్టాపర్స్ పెట్టి అభిప్రాయాలు సేకరించారు.